# ఇంతేనా?

ఆకాశవాణి విజయవాడ

"ఇది కాలక్షేపానికి కథకాదు
ఆహ్లాదానికి కథలాటి వ్యాసం"
పేషంట్లు పక్కింటి వాళ్ళు చెప్పింది నమ్మినట్టుగా
డాక్టర్ చెప్పింది నమ్మరు. ఆదే దురదృష్టం

—జయప్రద

"దేవుడు వద్దన్నాళ్ళకే ఇస్తాడు" నిట్టూర్చింది నా పేషెంటు సంధ్య.

ఆ నిట్టూర్చిన పేషెంటు నలుగురి బిడ్డల తల్లి. మరలా గర్భవతి.

నేను నవ్వాను.

"బిడ్డల్నిచ్చే ఉద్యోగం దేవుడి దగ్గరనుండి మనం తీసుకొని చాలా కాలమయింది. వద్దనుకున్నా, కావాలనుకున్నా అది మన చేతుల లోనే వుంది. మీరు నమ్మే బ్రహ్మదేవుడు సీటుకోల్పోయాడు" అని జోక్ జతచేసాను.

తలవంచుకుంది సంధ్య.

"నీకిపుడు ఇరవయ్ రెండేళ్ళనుకుంటా" కార్డులో వయసు కాలం వేపు చూస్తూ అన్నాను.

అవునన్నట్లు తలూపిందామె.

"చూడూ నీకు తెలియని వయసులో చేయకూడని వయసులో మీ అమ్మ నీకు పెళ్ళిచేసింది."

"అవును పదిహేనేళ్ళకే" ఆమె ముఖంలో కొంత ధైర్యం.

తప్పు ఒకరి నెత్తినవేసి మనం నిస్సహాయులం అనుకునే భావనలో వుండే ధైర్యం అది.

ఆ ధైర్యంకోసమే ఈ నిశ్చింతకోసమే మనిషి దేవుణ్ని యింకా స్థిరంగా వుంచాడు.

మనంచేసే తప్పులన్నింటికీ లేని పైవాణ్ని బాధ్యుణ్నిచేసి మనం నిమిత్తమాత్రులమనుకొని తప్పించుకుంటున్నాం. ఇంకా తప్పులు చేస్తూ వున్నాం.

సంధ్య కొద్దిగా దిగింది నేను తేర్చుకున్నాను.

"ఆ ఇరవయ్ రెండేళ్ళకి నలుగురి బిడ్డల తల్లివయ్యావు. మళ్లా ఇప్పుడు మరో కాన్పు"

"అమ్మో! ఇంకా కనడమా'" బెదిరిపోయిందా పసిపిల్ల.

"అబార్షన్ చేసేయండమ్మా!" దీనంగా అడిగింది.

అలా అడిగి తలదించుకుంది.

"మరలా అబార్షనా? ఉహుఁ అది ఆరోగ్యానికి మంచిదికాదు. ఇప్పటికే రెండుసార్లు చేయించుకున్నావు"

మాట్లాడలేదు నా పేషెంట్.

ఇక మాట్లాడటానికి ఆమెకు సాహసంలేదు.

రెండోసారి గర్భం తీసినపుడే గట్టిగా చెప్పాను మరోసారి అబార్షన్ కొస్తే చేయననీ వసతి చూసుకుని ట్యూబెక్టమీ ఆపరేషన్ చేయించుకోవడానికి రమ్మనీ....

నాలుగురోజుల్లో పిల్లలు లేకుండా ఆపరేషన్ చేయించుకుంటాను అని మనస్ఫూర్తిగా ఒప్పుకొని వెళ్ళిన సంధ్యకూడా అందరు పేషంట్స్ లాగే మరలా గర్భంతోనే ప్రత్యక్షమయింది.

"చూడు సంధ్యా! గవర్నమెంట్ అబార్షన్ లీగరైజ్ చేసింది. బిడ్డకి బిడ్డకీ మధ్య దూరం వుంచటానికి వాడే ఫామిలీ ప్లానింగ్ పద్ధతులు ఫెయిల్ అయితే చేయించుకోమని.

అంతేగాని ఇలా గర్భాలు తీయించుకుంటూ ఆరోగ్యం పాడు చేసుకోమనిగాదు"

ఇబ్బందిగా కుర్చీలో కూర్చుంది సంధ్య.

నేను సంధ్యకు మొదటి కాన్పుచేసి లూప్ పెడుతున్న రోజు సంధ్య తల్లి బెదిరిపోయింది.

"ఆ లూపులూ, అయ్యావొద్దులేమ్మా అయ్యో.... పైకెళ్ళిపోయి ఆపరేషన్లు అవుతున్నాయ్టట కదా?"

ఇలాటి భయం సంధ్య తల్లి సుబ్బమ్మలోనే కాదు, విద్యావంతులలో కూడా వుంది.

లూప్ స్థానభ్రంశం జరిగినందువల్ల ఆపరేషన్చేసి లూప్తీసిన కేసులు చాలా అరుదు.

అదికూడా పేషంట్ అపుడపుడూ డాక్టర్ దగ్గరకు చెకప్కురాక అజాగ్రత్త చేయడంవల్ల జరుగుతుంది.

ఆ విషయం నేనెంతగా విశదీకరించి చెప్పినా సుబ్బమ్మ విన్లేదు వినదు.

ప్రక్కింటివాళ్ళ మాటలు నమ్మినంతగా డాక్టరు మాటలు నమ్మని అజ్ఞానం ఇంకా మన ప్రజల్లో వుంది.

వైద్యం గురించి పత్రికల్లో కూడా విస్తృతంగా వ్రాస్తున్న ఈ రోజుల్లోనూ, వైద్యవిజ్ఞానం ఇంకా గాఢ సుషుప్తిలోనే వుంది.

ఎప్పుడు జాగృతమౌతుందో ఇది?

"డాక్టరమ్మా" తగ్గుస్థాయిలో పిలిచింది నా పేషెంటు.

నా తీర్పుకొరకు ఎదురు చూస్తోందామె.

మొదటి కాన్పు తర్వాత పదిలెలలకే సంధ్య మరల గర్భవతి అయి వచ్చినరోజు నాకు బాగా గుర్తుంది.

ఆరోజు....

"ఇంతత్వరగా మరలా తల్లయితే ఆమె ఆరోగ్యానికే మంచిది కాదు. మొదటి బిడ్డకూ పోషణ జరగదు.

కాబట్టి ఇప్పుడు గర్భం తీసేసి ఫామిలీ ప్లానింగ్ మాత్రలు రాసి స్తాను.

మూడు సంవత్సరాలు నిశ్చింతగా అవి వాడితే తర్వాత గర్భం వస్తే వుంచుకోవచ్చు" అని నేనన్నప్పుడు సుబ్బమ్మ కన్నీళ్ళు పెట్టుకుంది.

"ఈ బిడ్డని కూడా నేనుండగానే కనేస్తే ఆలనా పాలనా నేను చూసుకుంటాను. నేను పొయ్యాక దానికెవరు చేస్తారూ? ఎట్టాగూ రానే వచ్చింది కనేస్తే పనయిపోద్ది"

నాకు బాధనిపించింది....

కానీ ఆ బాధ ఆమె కన్నీళ్ళకి కాదు ఆమె మూఢత్వానికి.

పనయిపోతుందని పెళ్ళిచేయడం, బిడ్డల్ని కనేయడం ఇది జీవితము కాదు.

జీవితంలో తన ఆనందాన్ని పంచడానికి, బాధ్యతల్ని పంచుకోడానికి భాగస్వామి కావాలనిపించకముందే పెళ్ళి, మాతృత్వ వాంఛ కలగకముందే బిడ్డ—ఇవి భారాలేగానీ జీవితానందాలు కాలేవు.

దేవుడిచ్చిన పాతికేళ్ళ జీవితాన్నయినా చూడకుండానే, భర్తతో భావుకత తీరకుండానే నలుగురు బిడ్డలకు తల్లయ్యాక జ్ఞానోదయమయి ఏమిలాభం?

"డాక్టరమ్మా! ఈసారికి కాదనకమ్మా!" ప్రాధేయపడుతోంది సంధ్య.

ఇది నాకు కొత్తకాదు. పైగా ఇది ఆమెకు ఆఖరి గర్భస్రావం కాదు.

దీన్ని తీసిపంపిస్తే పై సంవత్సరానికి మరో వాక్య నిర్మాణంతో ఇదే ప్రార్థింపు.

అందుకే ఈసారి నేను లొంగదల్చుకోలేదు.

"అలాగే చేస్తాను...." నేను వాక్యం పూర్తిచేయకముందే ఆమె సంతోషపడిపోయింది.

నాలో ఆమెకు భగవంతుడు కనిపించాడు. పిండాన్ని వేయడానికి ఆయన తీయడానికి నేను....

ఎంతపిచ్చి!

"....కానీ నువ్వీరోజే ట్యూబెక్టమీ ఆపరేషన్ చేయించుకోవాలి"

ఆమె ముఖంలో కాంతి ఆరిపోయింది.

"ఇప్పుడేనా?" నసిగింది.

"వసతి చూసుకుని వస్తాను డాక్టరమ్మా" నన్ను కరిగిస్తూ అంది. కానీ నేను కదలదల్చుకోలేదు. నేను కరిగి ఆమె ఆరోగ్యాన్ని కొవ్వొత్తిలా కరిగించదల్చుకోలేదు.

"చూడు సంధ్యా! మీ అమ్మ పదిహేనేళ్ళకే నీకు పెళ్ళిచేసి తప్పు

చేసింది. పిల్లల్ని ఎవరి ఆనందం కోసం కనాలో తెలీని వయసులో కన్నావు అదీ నీ తప్పుకాదు. కాని ఇప్పుడు నీకు ఇరవైరెండు సంవత్సరాలు. నీకేం కావాలో, నీకేది మంచిదో తెలుసుకునే వయసొచ్చింది. మీ అమ్మ చేసిన తప్పును విమర్శిస్తున్న నువ్వు యింకా ఆపరేషన్ చేసుకోకుండా ఆలస్యంచేసి తప్పు చేయకు."

నా కంఠంలో కరుకుదనానికి కొద్దిగా భయపడ్డా మరలా ధైర్యం తెచ్చుకుంటూ అంది సంధ్య.

"ఇప్పుడు చేసుకుంటే మూడు నెలలన్నా పనులు చేయకూడదు కదా! పై నెలలో కోతలు అవి అయిపోయాక వస్తాను "

"ఎవరు చెప్పారు-ఎవరు వీళ్ళల్లో ఈ నమ్మకాన్ని నాటారో!"

పిల్లలు లేకుండా ఆపరేషన్‌కి విశ్రాంతి అవసరంలేదు. చేసిన వారం పదిరోజులు కాస్త సున్నితంగా మెసలితే చాలు. శరీరానికి ఆపరేషన్ అయిన తర్వాత ఎక్సర్‌సైజ్ అవసరమని మేము ఘోష పెడుతుంటే, ఈ విశ్రాంతి పదం ఎవరు సృష్టించారో!

"పైగా మా అమ్మకూడా ఊర్లోలేదు. ఇప్పుడు చేయించుకుంటే నాకు పత్యం అదీ ఎవరు పెడతారు?"

"పత్యం.... ఈ పదాన్ని పేషంట్ల డిక్షనరీలోనుండి తీసేయిలేని అసమర్థులమయిపోతున్నందుకు దిగులు పడుతున్నాం. ఆపరేషన్ చేసేది గర్భసంచి ప్రక్కనున్న అండవాహినిమీదయితే అన్నంతినే పేగు కెందుకమ్మా నిషిద్ధాలు విధించడం" అదే చెప్పాను."

"ఆపరేషన్ చేసిన మరునాటినుండీ అన్నం తినొచ్చు. ప్రత్యేకంగా నీకోసం ఎవరో శ్రమపడి ఏదో చేయక్కరలేదు. అసలెలాటి పథ్యమూ అక్కరలేదమ్మా."

"అమ్మో! అరగొద్దూ!"

"నేను చెపుతున్నాను కదా ఇప్పుడు అరుగుతోంది క
అప్పుడూ అరుగుతుంది."

సంధ్య మాట్లాడలేదు.

నా మాటలు నమ్మిందని నేను అపోహపడలేదు. నాకు తెల
ఆమె నాలోని డాక్టర్ చెప్పేది నమ్మదు. ఎవరో ఎప్పుడో చెప్ప
నమ్ముతుంది. కాకపోతే ఎదురు చెప్పలేక నిశ్శబ్దంగా మి
పోయింది.

"సంధ్యా! ఆలోచించుకో, రెండూ ఒకసారి చేయించుకుం
నంటే ఈరోజుగానీ, రేపుగానీ చెపుతాను."

"అలాగే మీ యిష్టం" అని మరలా అంది.

"ఈ చేయించుకునేది ఆరోజే మీకు చెప్పినప్పుడే చేయించ
న్నుంటే బావుండేది. ఇద్దరు పిల్లలతో సరిపోయేది. మా అమ్మపడనిచ్చి
కాదు ఈరోజు మాత్రం తప్పిందా?"

ఈ పశ్చాత్తాపం తప్పదు. ఒకరిద్దరికి మించి కన్న ప్రతి
పశ్చాత్తాప పడాల్సిందే.

ఆ రోజులు కావివి. పెరుగుతున్న ధరలు, వాటితోపాటు పెరు
తున్న కోరికలు, ఆకర్షిస్తున్న నూతన ఆహ్లాదం తాలూకు ప
గాలు.

బహుసంతానంవల్ల అవి తీర్చలేని తల్లిదండ్రుల ఆర్థిక బల
నతవల్ల పిల్లల్లో పెరుగుతున్న అసంతృప్తి—ఎలాగయినా కోరికలు తీ
కోవాలన్న తపనలోనుండి పుడుతున్న పెడబుద్ధులు—సమాజం కలు
మైపోతోంది.

"మేడమ్! బయట పేషెంట్లు ఆలస్యమవుతోందని గొడవ చే
తున్నారు. పంపించమంటారా?" నర్స్ నారాయణమ్మ వచ్చి
గింది.

సంధ్యలాటి పేషంట్స్, సైకిక్ పేషంట్స్‌తో నేనిలా చాలా సేపు గడపడం, ఓపిలో సంచలనం....అప్పుడప్పుడూ యిదితప్పదు.

"పంపించు" అని సంధ్యవేపు తిరిగాను.

"కాసేపు ఆ ఎదురు సీట్‌లో కూర్చుని, ఆలోచించి ఈ రోజు చేయించుకుంటావో, రేపు చేయించుకుంటావో చెప్పు."

సంధ్య నా ఎదురు సోఫాలో కూర్చుంది. లోపలికొచ్చిన పేషంటు కూర్చుంది.

"ఏమ్మా, ఏం బాధ" అలవాటయిన ప్రశ్నలేసాను.

"అడపాదడపా బేదులవుతున్నాయి. మాటమాటికి తలనొప్పొస్తోంది. ఎప్పుడయినా కళ్ళు మొహం తిరిగినట్టుంటుంది. కాళ్ళుచేతులు అయితే చెప్పక్కరలేదు. ఒకటే నొప్పులు.

ఒంట్లో బొత్తిగా ఓపికుండడంలేదు. అటుపుల్ల ఇటు పెడితే చాలు గుండెల్లో దడ, ఆయాసం....మా ఆయన ఒకటే తిడుతున్నాడు, ఆపరేషన్ చేయించుకోకూడాకంటే ఎందుకు చేయించుకున్నావనీ...."

నేను తృళ్ళిపడి సంధ్యవేపు చూశాను.

ఇప్పటికి పిల్లలు లేకుండా ఆపరేషన్ చేయించుకోవడానికి ఆమెను ఒప్పించగలిగాను. ఇప్పుడు ఈ పేషంటు చదివిన కంప్లయింట్సు లిస్ట్ విన్నదంటే ఇక ఆపరేషన్‌కి ఒప్పించడం నావల్లయ్యేపని కాదు.

ఇలాటివాళ్ళ మాటలు వినే, వాటిని నమ్మేట్టు చెప్పి ఈ ఆపరేషనుకి భయపడుతూ నలుగురు బిడ్డల తల్లి అయిందామె.

నా అదృష్టం ఈ పేషంటు ఆపరేషన్ అనే పదం మాత్రమే వాడింది. పేషంట్లు ఆపరేషన్ అనే పదాన్ని ట్యూబెక్టమీకి మాత్రమే వాడతారని నాకు మాత్రమే తెలుసు. సంధ్యకు తెలీదు.

ఒక్క నిముషం నా పేషంటు వాగ్ధాటిని ఆపి సంధ్యతో అన్నాను.

"బయటకెళ్ళి మీవాళ్ళతో మాట్లాడుకుని రామ్మా" సంధ్య లేచి వెళ్ళింది. నేను పేషంటువేపుకి తిరిగాను.

"నీకు పిల్లలు లేకుండా ఆపరేషన్ అయి ఎంత కాలమైంది?"

"ఈడే కదా చేయించుకుందీ" నాకా విషయం గుర్తులేకపోవడం ఆమెకు చిన్నతనంగా అనిపించినా భావం ఆమె భాషలో వుంది.

"నువ్వెందుకు గుర్తులేవమ్మా, గుర్తున్నావు. ఎప్పుడు చేయించు కుందీ గుర్తులేదు" నిజానికి ఆమె నాకు గుర్తురాలేదు. ఆమెను నొప్పించడం ఇష్టంలేక అలా. అన్నాను. సంధ్యలా అందరూ గుర్తుండరు కదా!

"ఆ అయ్యింది ఓ పదేళ్ళు అయ్యుంటది."

"విరోచనాలూ, తలనొప్పీ ఆపీ ఎంతకాలంనుండి?" ఈ ప్రశ్న ఇలాటి పేషంట్సుని అడిగే అలవాటైన ప్రశ్నే. ఇలాటి పేషంట్సు నాకు చాలామంది.

"ఆఁ ఉంటది ఓ ఆర్నెల్లనుంచీ........ఆపరేషన్ చేయించక పోయినా బాగుండేది. ఒళ్ళు ఎందుకూ పనికి రాకుండా పోయింది."

నవ్వాలో, ఏడ్వాలో తెలియని అయోమయ స్థితి.

పిల్లలులేకుండా వుండటానికి కనిపెట్టబడిన ఓ ఆపరేషన్ ఆ మనిషిని నిరుపయోగంగా మార్చేపనయితే....అలాటి ఆపరేషని చేయించుకోమని డాక్టర్ ఫూల్ అయినా సలహా ఇస్తారా?

ఓ సహాయం చేయబోయి అంతకంటే పెద్ద నష్టం కలిగిస్తారా? ఎందుకు ఆలోచించరు వీళ్ళు? ఎదుగుతున్న మన మేధస్సును మరి దేనికి ఉపయోగపెడుతున్నట్టు మనం!

కార్డువేపు చూసాను. ఆమె పేరు సుగుణ.

"చూడు సుగుణా! నువ్వు చెప్పిన బాధలకీ, నీ ఆపరేషన్‌కీ ఎలాటి సంబంధమూ లేదు. వుండదు. కారణం...."

ఆమె నన్ను మధ్యలోనే ఆపింది.

"అట్టయితే, నేను ఆపరేషన్ ముందు గుండులా వుండేదాన్ని. రెండు చెరవలు నీళ్ళ చెరువునుండి తెచ్చేదాన్ని. ఇప్పుడు ఇటు చెంబు అటు పెట్టలేకపోతున్నాను గదా!"

"లాపాయింట్ -

"ఇప్పుడలా ఎందకుందో పరీక్షలు జరిపి చెపుతానుగాని, నీ ఆపరేషన్ అయి పదేళ్ళు. నీ బాధలు ఆరునెలలనుండి ఆవునా?

అవునన్నట్టు తలూపిందామె.

"నీ బాధలు ఆపరేషన్‌వల్ల అయితే అప్పటినుండీ రావాలికానీ ఇప్పుడెందుకొస్తాయి? పదేళ్ళ వయస్సు మీద పడింది అంటే మనశరీరం కూడా మిషన్ కదమ్మా. వయస్సుతోపాటు కొన్ని బాధలొస్తూ వుంటాయి. నేను ఆమె చేతే ఒప్పించాలని ప్రయత్నిస్తూ వుండగా మరో లాపాయింట్ తీసిందామె.

"మరి మా ప్రక్కింటి పారిజాతానికి ఇట్టాటి బాధలన్నీ ఆపరేషన్ అయినప్పడినుండీ ఎందుకొచ్చాయి?"

ఇక్కడ నేను క్షణం ఆలోచించాను. ఆమెనెలా ఒప్పించాలి? ఒక్కో డాక్టరు ఒక్కొక్కర్ని ప్రభావితం చేసినా చాలు. వాళ్ళ మరి కొందరి మేధస్సుకు పదును పెడతారు.

"నువ్వు నాకు లోపల పరీక్ష చేసి చెప్పు. ఆపరేషన్ పేగేమైనా దెబ్బ తింధేమో!"

"ఎంత అమాయకత్వం! అమాయకత్వం అందం అంటారు కవులు. కానీ ఎంత అపాయం! ఎంత అశాంతి.

"పరీక్ష చేస్తానుగానీ ఇది చెప్పు. నీపొట్టలో ఆపరేషన్‌కీ, ఎక్కడో వున్న నీ తల నొప్పికి ఏవిటి సంబంధం?"

"తలనొప్పి దేవుందిలే. నాల్రోజులుండి పోతాది. మరి బేదులు పొట్టలో నుండి కదా అవుతాయి?"

ఫర్వాలేదు. నా పేషంటు ఆలోచిస్తోంది. "నిజమే పొట్టలోనుండే అవుతాయి. కానీ సుగుణా! మన పొట్టలో చాలా అవయవాలుంటాయి. గర్భసంచి అన్నంతినే పేగు, ఒంటేలు నిలవచేసే పేగు, ఇంకా ఇంకా నేను ఆపరేషన్ చేసింది. గర్భసంచి, ప్రక్కనున్న పేగుమీద నీకు విరోచనాలకు కారణాలు చాలా వుంటాయి. కారణం పరీక్షలు చేసి చెప్తా గానీ ఇక నిస్సత్తువ, తల తిరగడం లాటివి ఎక్కువ విరోచనాలయి నందువల్ల వచ్చిన నీరసం తాలూకువి. భయపడకు అన్నీ తగ్గి పోతాయి."

"కానీ మా ఆయన ఆపరేషన్‌వల్లే వచ్చిందని తిడ్తుండాడే...."

"ఆయన సంగతి వదిలెయ్. నువ్వు ఆలోచించు. నేను ఆపరేషన్ చేసింది తలమీదకాదు తలనొప్పి రావడానికి. గుండెమీదకాదు గుండె దడరావడానికి. అన్నంతినే పేగులోనూ కాదు. అన్నం జీర్ణం కాకపోవడానికీ బేదులు అవడానికి....అర్ధం చేసుకోలేము.

చేసేది గర్భసంచి ప్రక్కనుండే అండవాహిని మీద-అండవాహినికీ, గుండెకీ, అన్నంతినే పేగుకీ, తలకీ కనెక్షన్స్ వుండదుకదా! అలాటప్పుడు నువ్వు చెప్పే బాధకీ, ఆపరేషన్‌కీ ఏమయినా సంబంధం వుంటుందా నువ్వేచెప్పు"

ఆమె ఆలోచనలో పడింది. బయట పేషంట్సు నామీద ఆలస్యానికి విరుచుకుపడే బాధ నుండి నన్ను తప్పించింది.

ఇంతకీ ఆమెకు అనేమియా రక్తం లేకపోవడం.

★ ★ ★ ★

ఆ రోజు సంధ్య తిరిగి లోపలి కొచ్చినట్టే ఈః రోజు ఆపరేషన్ అయిన నెల రోజుల తర్వాత లోపల కొచ్చింది కానీ ఆ రోజు ఆప రేషన్ అయిన నెల రోజుల తర్వాత లోపల కొచ్చింది. కానీ ఆ రోజు ఆపరేషన్ చేసుకోవడానికి నిర్ణయించుకుని లోపలి కొచ్చి-

"నాకు భయమేస్తోందమ్మా" అంది ఈః రోజు.

"ఆపరేషన్ అంటే ఇంతేనా?" అంది. అని చాలా హాయిగా నవ్వింది.